క్లుప్తంగా

రాజమ్మతల్లి విగ్రహావిష్కరణ



పూజలో పాల్గొన్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: వత్సవలసలో రాజమ్మ తల్లి విగ్రహావిష్కరణ మంగళవారం వైభవంగా జరిగింది. దాసుడు మైలపల్లి శ్రీహరి (దాసు) స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు సంబరంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కొర్ని సర్పంచ్ పీస గోపి తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్‌డబ్ల్యూఓ సుజాత

రణస్థలం: వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరీని శ్రీకాకుళం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ఎం.సుజాత మంగళవారం ఆవిష్కరించారు. రణస్థలం బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో వి.ధనుంజయరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యతనిఖీలు



విద్యార్థులను పరీక్షిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల: మండలంలోని దుప్పలవలసలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. పొన్నాడ పీహెచ్‌సీ పరిధిలోని తోటపాలెం, కొంగరాం గ్రామాల వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ ఇప్పిలి చిట్టిబాబు విద్యార్థులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు సురేంద్ర పాల్గొన్నారు.

మూగజీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్

లావేరు: గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్నందున, పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని పోతయ్యవలస పంచాయతీ సర్పంచ్ కొంపెల్ల అప్పన్న అన్నారు. గ్రామంలో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పెదలింగాలవలస సచివాలయాల వెటర్నరీ అసిస్టెంట్ జి.గోపాల్ పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల్లో పారుడు వ్యాధి రాకుండా పీపీఆర్ వ్యాక్సిన్ దోహదపడుతుందన్నారు.

విద్యా సామర్థ్యాల పరిశీలన



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న ఎస్‌సీఈఆర్‌టీ రిసోర్సుపర్సన్ ఈశ్వరరావు

లావేరు: మండలంలోని మురపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎస్‌సీఈఆర్‌టీ రిసోర్సుపర్సన్ ఈశ్వరరావు సందర్శించారు. లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం అమలుపై ఆరా తీశారు. 7, 8వ తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధనలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డైట్ లెక్చరర్ సూర్యప్రకాష్, హెచ్‌ఎం ఎం.అరుణ పాల్గొన్నారు.

రైతులకు ఈకేవైసీ తప్పనిసరి



నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

లావేరు: ఈ-క్రాప్‌లో పంటల వివరాలు నమోదు చేయించుకున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ వి.శ్రీనివాసరావు అన్నారు. వెంకటాపురంలోని రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ తదితర వివరాలను అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు ఆధారంగానే రైతుభరోసా పథకం, పంటల బీమా వర్తిస్తుందన్నారు. రాయితీ విత్తనాలు అందాలంటే ఈకేవైసీ విధిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.మహేష్‌నాయుడు, రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మీ, వలంటీరు పుష్పారావు పాల్గొన్నారు.

● కంటి వెలుగు



కళ్లేపల్లి గ్రామంలో మంగళవారం వైఎస్సార్ కంటి వెలుగు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఎన్.లిల్లీ, ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కె దాస్ ఆధ్వర్యంలో 50 మంది వృద్ధుల కళ్లను పరీక్షించి ఐదుగురిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు. పది మందిని ఉచిత కళ్లద్దాలకు ఎంపిక చేశారు.

– శ్రీకాకుళం రూరల్

● బాధితులకు సాయం

నగరంలోని రెళ్లవీధిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితురాలు రెళ్ల రమణమ్మకు రెడ్‌క్రాస్ ఆసరాగా నిలిచింది. సంస్థ చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో బియ్యం, టార్పాలిన్, దుప్పటి, హైజిన్ కిట్టు, వంటపాత్రలు మంగళవారం అందజేశారు.

– శ్రీకాకుళం కల్చరల్



● క్యాన్సర్‌ను జయిద్దాం



క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి.మీనాక్షి అన్నారు. మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన సైకిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్, ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకూర్మం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్.పద్మావతి, ఎంపీహెచ్‌ఈవో నాగభూషణరావు, ఎంఎల్‌హెచ్‌పీ విస్వాంత్, మన్మధరావు, పాఠశాల హెచ్‌ఎం జి.దయానిధి, విద్యార్థులు పాల్గొన్నారు.

– గార

అమరవీరులకు ఘన నివాళి



గార: వీర జవాన్లకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

- పుల్వామా టెర్రరిస్టు దాడి హేయమైన చర్య
- జవాన్లకు అంజలి ఘటిస్తూ శాంతిర్యాలీ

రణస్థలం: 2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా దాడిలో వీరమరణం పొందిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు మంగళవారం రణస్థలంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. అమర వీరుల జ్ఞాపకార్థం భారీ ర్యాలీ చేపట్టి భారత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: పుల్వామా ఆత్మాహుతి దాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించగా వారిని స్మరిస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతా కల్యాణ్ అనురాగ నిలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది పెంకి చైతన్య, బి.చిన్మయ, కె.సత్యనారాయణ, బి.సతీష్, బి.శ్రీధర్, సాయి, సూర్యప్రకాష్, మదీనా, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గార: పుల్వామా టెర్రరిస్టు దాడిలో అసువులు బాసిన అమరవీరులకు కె.మత్స్యలేశం పరిధిలోని బుద్ధా పాఠశాల విద్యార్థులు మంగళవారం నివాళులర్పించారు. 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైన ఘటనను వివరిస్తూ బ్లాక్‌డేను పాటించారు. సర్పంచ్ బి.లలిత, పాఠశాల చైర్మన్ బి.ఎర్రన్న, ప్రిన్సిపాల్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: పుల్వామా ఆత్మాహుతి దాడిలో మృతి చెందిన జవాన్లకు మంగళవారం జేసీఐ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. జేసీఐ గ్రీన్ సిటీ అధ్యక్షుడు మణిశర్మ ఆధ్వర్యంలో రామలక్ష్మణ కూడలి నుంచి ర్యాలీ చేపట్టారు. అమరులైన జవాన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో రమణ, కోదండరామ్, సెనేటర్ మధుబాబు, మల్లేశ్వరరావు, గణపతి, సాయి, భజరంగదళ్ ఉమ మహేశ్వరరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: ర్యాలీ చేపడుతున్న విశ్వ హిందూ పరిషత్ సభ్యులు



శ్రీకాకుళం కల్చరల్: శాంతాకల్యాణ్ అనురాగ నిలయం వద్ద జవాన్లను స్మరిస్తున్న దృశ్యం

శివరాత్రి వేడుకలకు మంత్రికి ఆహ్వానం



మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న పాలకమండలి సభ్యులు

శ్రీకాకుళం రూరల్: నగరంలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలంటూ పాలకమండలి సభ్యులు మంగళవారం మంత్రి ధర్మాన ప్రసాదరావు, యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడులను పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ సుంకరి కృష్ణ, ఉరిటి శ్రీనివాస్, అర్చకులు శ్రీరామ్మూర్తి, పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, నక్క రామరాజు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సమగ్ర భూ సర్వే



సూచనలిస్తున్న అధికారులు

జి.సిగడాం: సమగ్ర భూ సర్వే శరవేగంగా చేపట్టాలని భూ సర్వే విభాగం డిప్యూటీ తహసీల్దార్ బి.హనుమంతరావు, డీటీ ఎస్.ఎస్.నిర్మల సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో సచివాలయాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమక్షంలో సర్వే చేయాలన్నారు. కప్పరాం, జగన్నాథపురం, నాయుడువలస, ఆనందపురం, నర్సింహపురం గ్రామాల్లో సర్వే పూర్తి చేసి పట్టాలను ఇప్పటికే పంపిణీ చేశారు. ఎందువ, జాడ, మధుపాం, ముషినివలస, పాలఖండ్యాం, ఆబోతులపేట, గేదెలపేట, వెంకయ్యపేట, చంద్రయ్యపేట, గంగువారి సిగడాం, వెలగాడ, గంగన్నదొరపాలెం, టంకాల దిగ్గువలస గ్రామాల్లో సర్వే చురుగ్గా సాగుతోందన్నారు. రైతులు సహకరిస్తే మరింత సర్వే వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్లు మొయ్యి ఈశ్వరరావు, మొదలవలస పావని, సుంగవరపు గాయిత్రి, పాట్నూరు హేమవెంకట ప్రియ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సరుకుల వితరణ



బాధితులకు సరుకులు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రణస్థలం: మండలంలోని తెప్పలవలస పంచాయతీ నీలంపేటలో అగ్ని ప్రమాదం సంభవించి రెండు పూరిళ్లు కాలిపోయాయి. బాధిత నిరుపేద కుటుంబాలైన యాగాటి సింహాద్రి, కుప్పిలి ఆదినారాయణలకు మంగళవారం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాంలు నిత్యావసర సరుకులు, దుస్తులు, సామగ్రి, నగదు అందజేశారు. ప్రభుత్వపరంగా సాయం అందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వో రామస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, బొమ్మలాట శ్రీరాములు, దన్నాన హరి, కొయ్య సోములరెడ్డి, యాగాటి నాగరాజు, మహంతి జోగినాయుడు, మింది శ్రీనివాసరెడ్డి, మహంతి సత్యనారాయణ, యాగాటి తవుడు, కుప్పిలి అశిరయ్య, తోట ఆదినారయణ, యామల మధు తదితరులు పాల్గొన్నారు.

విజయ గణపతికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఆంధ్రా విద్యా సంఘం ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడమే ఆంధ్రా విద్యా సంఘం (ఏవీఎస్) ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తురక ప్రసాద్ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడిలో ప్రాణాలుకోల్పోయిన సైనికులకు నివాళులర్పిస్తూ మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా సంఘటితం కావాలని, ఉగ్రశక్తులను అడ్డుకునేందుకు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీరాములు, ఏవీఎస్ జిల్లా అధ్యక్షుడు జితేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని నాగావళి నదీతీరంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో మాఘ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి క్షీరాభిషేకాలు చేసి అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఎన్నికల కోడ్ విధిగా అమలుచేయాలి



జి.సిగడాం: మాట్లాడుతున్న ఎన్నికల నియమావళి అధికారి శ్రీనివాసరావు

శ్రీకాకుళం రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారి రఘు ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. కోడ్ అమల్లో ఉన్నందున పార్టీ పోస్టర్లను తొలగించాలని, నాయకుల విగ్రహాలకు ఫొటోలకు మాస్కులు వేయాలని సూచించారు.

జి.సిగడాం: ఎమ్మెల్సీ కోడ్ నిబంధనాలను తప్పనిసరిగా పాటించాలని మండల ఎన్నికల ప్రవర్తన నియమావళి అధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు



చిలకపాలెం హెచ్చరిక బోర్డును పరిశీలిస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎచ్చెర్ల ఎస్‌ఐ వి.సత్యనారాయణ అన్నారు. చిలకపాలెం, కేశవరావుపేట, కుశాలపురం బైపాస్ కూడళ్లను మంగళవారం పరిశీలించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమిత వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ప్రమాదాలపై వాహనచోదకులకు అవగాహన కల్పించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని శ్రీకాకుళం వన్ టౌన్ ఎస్‌ఐ బి.గణేష్ పిలుపునిచ్చారు. నగరంలోని భాష్యం పాఠశాలలో మంగళవారం నిర్వహించిన అంతర పాఠశాలల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జెడ్ఈఓ శివ నారాయణ, ప్రధానోపాధ్యాయిని రాకేష్ రాయ్ తదితరులను పాల్గొన్నారు.

త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఇవ్వాలి



విద్యుత్ అధికారులను, సిబ్బందిని ప్రశ్నిస్తున్న రైతులు

లావేరు: వ్యవసాయ పంపుసెట్లకు త్రీఫేజ్ విద్యుత్‌ను ఎందుకు సక్రమంగా సరఫరా చేయడం లేదని లావేటిపాలెం, కేశవరాయునిపురం, జీజీవలస గ్రామాల రైతులు మంగళవారం విద్యుత్ శాఖాధికారులను ప్రశ్నించారు. ఈ మేరకు లావేరు విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులను, సిబ్బందిని కలిశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ పంపుసెట్లకు పగటి పూట 9 గంటల పాటు నిరంతరాయంగా త్రీ ఫేజ్ సరఫరా చేయాలని చెబుతున్నా ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. ఆదివారం కేవలం 3 గంటలు మాత్రమే ఇచ్చారని, సోమవారం 5 గంటలు ఇచ్చారని, మంగళవారం 3 గంటల పాటు విద్యుత్ సరఫారా నిలిపివేశారని.. ఇలాగైతే పంటలు ఎలా పండించాలని ఆవేదన వ్యక్తం చేశారు. తీరుమారకపోతే ఆందోళన తప్పదని రైతులు లంకలపల్లి భాస్కరరావు, ఇనపకుర్తి సురేష్, ఇజ్జు సూరిబాబు తదితరులు స్పష్టం చేశారు.

దార్శనికుడు దామోదరం సంజీవయ్య



దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద నివాళులు అర్పించిన దళిత బహుజన సంఘాల నాయకులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ) : గొప్ప రాజనీతిజ్ఞుడు, మేలుకలిగే ఎన్నో సంస్కరణల సంక్షేమానికి కృషిచేసిన దార్శనికుడు దామోదరం సంజీవయ్య అని పలు దళిత బహుజన సంఘాల నాయకులు కొనియాడారు. తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా మంగళవారం బాపూజీ కళామందిర్ ఎదురుగా దామోదరం సంజీవయ్య పార్కులో ఆయన విగ్రహానికి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో సంఘాల జేఏసీ నాయకులు కంఠ వేణు, తైక్వాండో శ్రీను, పిట్టా చంద్రపతిరావు, ఎల్.అనంతరావు, యజ్జల గురుమూర్తిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకోసం శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లకినేని రవికుమార్, అర్జి కోటి, కోసూరు ఉదయ్‌కుమార్, అర్జి ఈశ్వరరావు, జె.రామారావు, పెయ్యిల చంటి, పి.ఎ స్.ఎస్.ఆర్.శర్మ, నవీన్, శేఖర్, కిరణ్ రెడ్డి, అర్జి శ్రీకాంత్, నల్ల బారికి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు వేతనం అందించాలి

ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులకు వేతనం గిట్టుబాటు అయ్యేలా పనులు చేయించాలని ఏపీఓ శోభాదేవి సిబ్బందికి సూచించారు. మండలంలోని ఎచ్చెర్ల, చిలకపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు విజయవాడలోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, గృహ సారథుల నియామకం తదితర అంశాలపై చర్చించారు. – విజయనగరం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో బుధవారం జరజాం, సంతసీతారాంపురం పంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోత అమల్లో ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చురుగ్గా ఎస్‌డీజీ సర్వే

లావేరు: మండలంలోని 23 సచివాలయాల పరిధిలో మంగళవారం ఎస్‌డీజీ సర్వే చురుగ్గా సాగింది. సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు గ్రామాల్లో పర్యటించి గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లల వివరాలు, జగనన్న గోరు ముద్ద పథకం లబ్ధిదారుల వేలిముద్రలను సేకరించారు. ఎస్‌డీజీ సర్వేకు సహకరించాలని కోరారు.